శుక్ర వారం
10-03-2023
సంపుటి - 08,
సంచిక - 270
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## నాలుగో టెస్టులో ఇద్దరు ప్రధానుల సందడి



స్టేడియంలో కలియ తిరిగిన అల్బనీస్, మోడీ

ఆటగాళ్లతో కరచాలనం చేసిన ఇద్దరు ప్రధానులు

అహ్మదాబాద్, మార్చి 9 (సమ సమాజం): భారత్,ఆస్ట్రేలియా నాల్గో టెస్టుకు భారత ప్రధాని నరేంద్రమోడీ, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ హాజరయ్యారు. గుజరాత్ లోని నరేంద్ర మోడీ స్టేడియానికి విచ్చేసిన ఇద్దరు ప్రధానులకు అభిమానులు, గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు, బీసీసీఐ అధికారులు ఘన స్వాగతం పలికారు. టాస్ గెలిచిన అనంతరం స్టేడియంలో జాతీయ గీతం ప్రారంభం కాగానే ఇరు దేశాల నేతలు ఆటగాళ్లతో కరచాలనం చేసి పరిచయం చేసుకున్నారు. ప్రధాని మోడీని ఆటగాళ్లకు కెప్టెన్ రోహిత్ శర్మ పరిచయం చేశారు. తర్వాత ప్రధాని మోడీ, అల్బనీస్ తమ జట్టు కెప్టెన్లు రోహిత్ శర్మ, స్టీవ్ స్మిత్ లకు టెస్టు క్యాప్ లను అందజేశారు. భారత్- ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇద్దరు ప్రధానులు గోల్ఫ్ కారులో భారీ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. స్టేడియంలో తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదం చేశారు. అంతకుముందు బీసీసఐ అధికారులు ఇద్దరు ప్రధానులకు జ్ఞాపికలను అందించారు. అంతకుముందు ఇద్దరు ప్రధానులు పీఎం ఫ్రెండ్ షిప్ హాల్ ఆఫ్ ఫేమ్ కు వెళ్లారు. అక్కడ రవిశాస్త్రి వారిద్దరికీ స్వాగతం పలికి హాల్ ఆఫ్ ఫేమ్, ఇండియా ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్ర గురించి వివరించారు.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

## కెసిఆర్ అధ్యక్షతన నాలుగున్నర గంటలపాటు భేటీ

### గృహలక్ష్మి పథకం ▶ కింద సొంత జాగాలో ఇళ్ల నిర్మాణం

- ఒక్కో ఇంటికి 3 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- ఇంటి ఇల్లాలి పేరుమీదే పథకం అమలు
- దళితబంధు రాష్ట్రమంతటా అమలుకు నిర్ణయం
- నాలుగు లక్షల ఎకరాల పోడు పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 14న అంబేడ్కర్ విగ్రహావిష్కరణ
- కాశీ,శబరిమలలో 25కోట్లతో వసతి గృహాలు
- ఎప్రిల్ నుంచి రెండోవిడత గొర్రెల పంపిణీ
- జీవో 58,59 కింద పట్టాల పంపిణీకి ఆదేశాలు
- కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి హరీష్ రావు



హైదరాబాద్, మార్చి 9 (సమ సమాజం): తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు అంశాలను చర్చించి నిర్ణయం తీసుకున్నారు. దాదాపు నాలుగున్నర గంటటల పాటు వివిధ అంశాలను చర్చించారు. దళితబంధు, పోడు పట్టాలు, పేదల గృహనిర్మాణానికి 3 లక్షల ఆర్థిక సాయం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ పథకానికి గృహలక్ష్మి అని పేరు పెట్టారు. రాష్ట్ర కేబినెట్ సుదీర్ఘంగా చర్చించి, సీఎం కేసీఆర్ నాయకత్వంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. దళితబంధు, డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం, పోడు భూముల పట్టాల పంపిణీ, జీవో 58,59, దేశంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ, కాశీ, శబరిమలలో రూ. 25 కోట్ల చొప్పున నిధులతో వసతి గృహాల ఏర్పాటు తదితర అంశాలపై కేబినెట్ లోతైన చర్చ జరిపి, నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. కేబినెట్ భేటీలో చర్చించిన.. తీసుకున్న నిర్ణయాల గురించి మంత్రి హరీష్ రావు మీడియాకు తెలిపారు. మీడియా సమావేశం లో మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస గౌడ్ కూడా పాల్గొన్నారు. త్వరలో దళితబంధు పథకం రెండో విడత ప్రక్రియను చేపట్టనున్నట్లు మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. దళితబంధు లో ఒక లక్షా 30 వేల కుటుంబాలకు రెండో విడత కింద ఆర్థిక సాయం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశిం చారు. హుజూరాబాద్‌లో వందశా తం లబ్దిదారులకు దళితబంధు అం దించామన్నారు మంత్రి హరీష్ రావు. మిగతా 118 నియోజకవర్గాల్లో.. ఒక్కో నియోజకవర్గానికి 1,100 మందికి దళితబంధును రెండో విడతలో అందించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. 118 నియోజక వర్గాల్లోని 1,29,800 మంది లబ్దిదా రులకు అందించనుండగా.. మరో 200 మందికి చీఫ్ సెక్రెటరీ నేతృత్వ ంలో లబ్దిదారులకు అందజేయ నున్నామన్నారు. రాష్ట్రంలోని లక్షా 30 వేల కుటుంబాలకు దళితబంధు పథకం ఇవ్వాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నామని మంత్రి హరీష్ రావు వెల్లడించారు. సొంత స్థలం ఉన్నవారు ఇంటి నిర్మాణం చేసుకునేందుకు ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం పథకానికి 'గృహలక్ష్మి పథకం'గా పేరు పెడుతున్నామని తెలిపారు. గృహలక్ష్మీ పథకం ద్వారా 4 లక్షల మందికి ఇల్లు మంజూరు చేయాలని నిర్ణయం. గృహలక్ష్మి పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తామని అన్నారు. లబ్దిదారుడు తనకు నచ్చిన విధంగా కట్టుకునే విధంగా నిబంధనలు సులభతరం చేశామని, పథకం కోసం రూ.12వేల కోట్ల నిధుల కేటాయింపు చేస్తామని అన్నారు. ఒక్కో ఇంటికి రూ.3 లక్షలు గ్రాంటుగా ఇవ్వనున్నారు. ఇకపోతే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు నెలాఖరు వరకూ గొర్రెల పంపిణీ 3వ పేజీలో...

## సిఎం కెసిఆర్ అనూహ్య నిర్ణయం

మహిళా మంత్రులు ఢిల్లీ వెళ్లాలని ఆదేశం

మంత్రులతో పాటు పలువురు మహిళా ఎమ్మెల్యేల పయనం

నేటి కవిత దీక్షలో పాల్గొననున్న బిఆర్ఎస్ మహిళలు

హైదరాబాద్, మార్చి 9 (సమ సమాజం): తెలంగాణ కేబినెట్ భేటీలో సీఎం కేసీఆర్ అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. సమావేశం జరుగుతుండగానే మహిళా మంత్రులను ఢిల్లీకి పంపించాలని నిర్ణయించారు. ఈ మేరకు మహిళా మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ ఇద్దర్నీ ఢిల్లీ వెళ్లాలని సూచించారు. కేసీఆర్ ఆదేశాలతో మంత్రులిద్దరూ సమావేశం మధ్యలోనే బయటికొచ్చి ఢిల్లీ వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. మంత్రులతో పాటు పలువురు మహిళా ఎమ్మెల్యేలు కూడా వెళ్లే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం జంతర్ మంతర్ దగ్గర బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దీక్ష చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవితే దగ్గరుండి చూస్తున్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దీక్షను ప్రారంభించనున్నారు. గురువారం సాయంత్రం ఏచూరి ఇంటికెళ్లిన కవిత.. ఆయన్ను కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. మరోవైపు.. దీక్షా కార్యక్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు విపక్ష పార్టీలకు చెందిన నేతలు పాల్గొంటారు. కవిత దీక్షకు జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మద్దతు పలికారు. దీక్ష ముగింపునకు సీపీఐ కార్యదర్శి డి. రాజా హాజరుకానున్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా దేశంలోని 18 పార్టీలకు చెందిన నేతలు, ఆయా పార్టీల బృందాలు పాల్గొననున్నాయి. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి వివిధ మహిళా సంఘాలు, మహిళా హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలు పాల్గొనబోతున్నాయి. ముఖ్యంగా కవిత చేపట్టిన ఈ దీక్షకు రాజ్యసభ సభ్యుడు సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ ప్రత్యేకంగా హాజరుకానున్నారు.

## అవి ఇడి సమన్లు కాదు.. మోడీ సమను



హైదరాబాద్, మార్చి 9 (సమ సమాజం): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఇచ్చింది ఈడీ సమన్లు కాదు.. కచ్చితంగా మోదీ సమన్లని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. వరుసగా మంత్రుల మీదా ఇడి,ఐటి దాడులు చేయించారని అన్నారు. మా మంత్రి గంగుల మీద ఈడీ, సీబీఐ దాడులు చేయించారు. మల్లారెడ్డి మీద ఐటీ దాడులు చేయించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ పీఏ ఇంటి మీద ఈడీ దాడి చేసింది. జగదీశ్ రెడ్డి పీఏ ఇంటి మీద ఐటీ దాడులు చేసిందని తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. మీడియా సమావేశంలో మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ 3వ పేజీలో...

## ఆరునూరైనా ఇక రాజధాని విశాఖే



చకచకా పనులు కానిస్తున్న అధికారులు

ఉగాది తరవాత మకాం మార్చే యోచన

విశాఖపట్టణం, మార్చి 9 (సమ సమాజం): విశాఖలో సిఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటుకు చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. విశాఖ నుంచి పాలన చేసే అంశంపై ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే సిఎం ప్రకటించ నున్నారని సమాచారం. ఉగాది తర్వాత అక్కడ నుండే పరిపాలన జరగనుంది. దీనికోసం స్థానిక అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ పీఠాధిపతి స్వరూపానంద ఆశిస్సులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన పెట్టిన ముహూర్తానికి ఓకే చెప్పనున్నారని సమాచారం. సుప్రీం కోర్టు, హైకోర్టులో కేసులు ఉన్న నేపథ్యంలో పరిపాలనా రాజధానిపై పూర్తి స్థాయి ప్రకటన, స్పష్టత ఇవ్వకపోయినా సిఎంఒను మాత్రం విశాఖలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రిషికొండ, భీమిలికి అనుకుని ఉన్న ప్రాంతాలను ప్రభుత్వం విఐపి జోన్‌గా గుర్తించినట్లు తెలిసింది. రిషికొండపై ఏర్పాటు చేసే భవనాల్లోనే సిఎంఒ ఉండనుంది. దానికి ఆనుకుని ఉన్న నిర్మాణాల్లోనే సిఎంఒ అధికారులు, కొన్ని ప్రధాన విభాగాల హెచ్‌ఒడిలు ఏర్పడనున్నాయి. భీమిలి, విశాఖపట్నం మధ్యలో అన్ని ప్రాంతాలనూ కలిపే విధంగా రవాణా వ్యవస్థనూ ఏర్పాటు చేయనున్నారు. అత్యవసరం అయితే కొన్ని కార్యాలయాలను ఆంధ్రా యూనివర్సిటీకి సంబంధించిన భవనాల్లోనూ పెట్టే అవకాశం ఉందని తెలిసింది. . ఇప్పటికే విశాఖ బీచ్‌రోడ్డు, ఇతర రోడ్లనూ అభివృద్ధి చేస్తున్నారు. భీమిలి వరకూ ఎటువంటి అడ్డంకులూ లేకుండా రవాణా సదుపాయం ఏర్పాటు చేశారు. రిషికొండకు ఆనుకుని ఉన్న భవనాలను కార్యాలయా లుగా, అధికారుల నివాస ప్రాంతాలుగా ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగానే సిఎంఒలో పనిచేసే సిబ్బంది ఇప్పటికే విశాఖలో నివాసాలు ఏర్పాటు 3వ పేజీలో...

## కవిత అభ్యర్థనకు స్పందించిన ఇడి

11న సాయంత్రం విచారణకు రావాలని వెల్లడి

నేరుగా విచారణకు పిలవడంపై కవిత అభ్యంతరం



న్యూఢిల్లీ, మార్చి 9 (సమ సమాజం): మద్యం కేసులో తెలంగాణ సీఎం కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు హాజరుకు వెసలుబాటు కల్పించింది. అయితే ఈ నెల 11న విచారణకు హాజరు కావాలని ఈడీ వెంటనే తాఖీదులు పంపింది. గురువారం విచారణకు రావాలంటూ బుధవారం నోటీసులు ఇచ్చింది. చట్టసభల్లో మహిళకు రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో ఈ నెల 10న జంతర్‌మంతర్‌లో ధర్నా నిర్వహిస్తున్నానని, ఆ ఏర్పాట్లలో బిజీగా ఉండడం వల్ల తాను రాలేనని కవిత సమాధానం ఇచ్చారు. తనకు మరింత సమయం కావాలని కవిత కోరుతున్నారని, అయితే ఈడీ స్పందించ డం లేదని అధికార వర్గాలు తెలిపాయి. తొలుత మరింత గడువు కావాలని కోరినప్పటికీ బుధవారం అర్ధరాత్రి ఈ నెల 11నే విచారణకు హాజరయ్యేందుకు అంగీకరిస్తున్నట్లు కవిత తెలిపారు. ఈ మేరకు ఈడీ జాయింట్ డైరెక్టర్‌కు లేఖ పంపారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల 3వ పేజీలో...

## అతడూ..ఆమె..ఓ ఫ్రెండ్

నవీన్ మర్డర్‌పై హరిహరకృష్ణ స్పందన



నీహారిక కోసం నవీన్‌ను అంతమొందించిన ఫ్రెండ్

కస్టడీలో పోలీసులకు ప్రేమకథ వివరణ

హైదరాబాద్, మార్చి 9 (సమ సమాజం): నవీన్ హత్య కేసులో హరిహరకృష్ణ పోలీస్ కస్టడీ ముగిసింది. కస్టడీలో హరిహరకృష్ణ నోరు విప్పాడు. తనకు.. నవీన్‌కు పరిచయం నుంచి అతడిని హత్య చేసి పోలీసులకు దొరికిపోయే వరకూ ప్రతి విషయాన్నీ వెల్లడించాడు. నవీన్‌తో పరిచయం నుంచి మర్డర్ వరకూ హర్రర్ సినిమాను తలపించే స్టోరీ చెప్పాడు. హరిహరకృష్ణ పోలీస్ కస్టడీలో ఏం చెప్పాడన్న విషయాలు విస్తుగొలిపేలా ఉన్నాయి. తాను ఇంటర్ 2017-2019 మధ్య దిల్‌షుఖ్ నగర్ లోని ఐడియల్ జూనియర్ కాలేజ్ లో చదువుకున్నట్లు వెల్లడించాడు. నవీన్ నాకు టర్ సెకండ్ ఇయర్‌లో పరిచయం అయ్యాడు. నవీన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో, తానేను అరోరా ఇంజనీరింగ్ కాలేజ్‌లో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాం. నవీన్ నా దగ్గరికి , నేను నవీన్ కాలేజ్ దగ్గరికి తరుచూ వెళ్లి కలుసుకునే వాళ్ళం. నవీన్‌కు నీహారిక పరిచయం 3వ పేజీలో...

## మీరు మోడీని టార్గెట్ చేసే గొప్పోళ్లా

లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కున్నది ఎవరు

లిక్కర్ బిజినెస్ చేయమని తెలంగాణ ప్రజలు చెప్పారా

ఐదేళ్లు మహిళ మంత్రి లేకుండా చేసిందెవరు

కవిత, కెటిఆర్‌లపై విరుచుకు పడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 9 (సమ సమాజం): నోరు తెరిస్తే అబద్దాలు.. నిజం మాట్లాడమే తెలియదు వాళ్లకు అంటూ కవిత,కెటిఆర్‌లపై కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత కిషన్ రెడ్డి. మండిపడ్డారు. వాళ్లకు వాళ్లు గొప్పోళ్లుగా ఊహించుకుంటున్నారంటూ విరుచుకుపడ్డారు. తెలంగాణ సమాజం మొత్తం తలదించుకునే పని చేసిన కవిత.. రాజకీయ వేధింపులు అని మాట్లాడటం సిగ్గు చేటన్నారు. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోడీ టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. అన్నా చెల్లెళ్లు మోడీని టార్గెట్ చేసేంత 3వ పేజీలో...

# సంపాదకీయం


## కక్షసాధింపు రాజకీయాలు !

ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి.రాజకీయనేతలు..వారి సమస్యలు ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. రాజకీయాల్లో కక్షసాధింపు వ్యవహారాలు మిన్నంటాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయినా..ప్రాంతీ పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో అయినా కక్షసాధింపు రాజకీయాలు సాగు తున్నాయి. తమ ఆలోచనలకు అనుగుణంగా సాగడం..ప్రజల గురించి పట్టించుకోక పోవడం.. ప్రశ్నించిన వారిని కేసుఉల పెట్టి వేధించడం పరిపాటిగా మారింది. కవితపై కేసులు కావచ్చు..లిక్కర్ స్కామ్ కావచ్చు... ఆదానీ వ్యవహారం కావచ్చు...నిజాయితీ లోపించిందన్నది నూటికినూరుపాళ్లు నిజం. నిజానికి ఎన్నో అక్రమ కేసులు ఉన్నాయి. ఎన్నో మోసపూరిత కేసులు ఉన్నాయి. సిఎం రమేశ్, సుజనా చౌదరిలపై కేసులన్నీ వారు బిజెపిలో చేరగానే మాయమయ్యాయి. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ కేసులోనూ ఇలాగే వ్యవహరించారు. నిజానికి అవినీతి కావచ్చు, అక్రమాలు కావచ్చు... అందరినీ ఒకే గాటన కట్టే పాలన రావాలి. రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరని గుర్తించాలి. కవిత కేసునే తీసుకుంటే కేవలం రాజకీయ కక్షసాధింపు తప్ప మరోటి కానరావడం లేదు. అంతెందుకు బెయిల్‌పై ఉన్న జగన్ సిఎం గద్దెనెక్కినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలి. ఇలా అనేకానేక కేసులను పక్కన పెట్టారు. బ్యాంకులను దోచుకున్న వారు ఎందరో దర్జాగా తిరుగుతున్నారు. అందుకే పాలనలో రాటుదేలిన పాలకులు ప్రజా ఉద్యమాలకు పెద్దగా జంకడం లేదు. వాటిని కఠినంగా అణచివేసే విధానాలు బాగా వంటబట్టించుకున్నారు. తమ విధానాలతో కార్పోరేట్ సంస్థలకు లబ్ది చేకూర్చే లక్ష్యంతో పాలనా పగ్గాలు చేపడుతున్నారు. రాష్ట్రాల్లో కాంట్రాక్టర్లకు పాలకులు కొమ్ము కాస్తున్నారు. వారికి పనులుఅ ప్పగించడం..అందులో లాభాలు పొందడం అలవాటు చేసుకున్నారు. కార్పోరేట్ సంస్థలు విదులుస్తున్న డబ్బులతో అధికారంలోకి రావడ.. వారి కోసం ప్రభుత్వ పరంగా చేయాల్సని పనులు చక్కబెట్టడం రివాజు గా మారింది. ప్రాంతీయ పార్టీలైనా, దేశభక్తిని నరనరాన జీర్ణించుకున్నానని బీరాలు పలికే బిజెపి అయినా.. కార్పోరేట్లకు దాసోహం అంటోంది. ఎన్నికలకు ముందు ప్రజలను మచ్చిక చేసుకోవడం.. డబ్బులు పంచడం...అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచే పనులు చేయడం భారతదేశంలో అలవాటుగా మారింది. దీనికి ఘంగా ప్రజాస్వామ్య ముసుగు వేస్తున్నారు. అమరావతి రాజధానిని కొనసాగించాలని రైతులు ఉద్యమిస్తున్నా సిఎం జగన్ పట్టించుకోవడం లేదు. ఉద్యోగాలు భర్తీ చేయండనో లేదా ఉద్యమ అకాంక్షలు నెరవేర్చాలని తెలంగాణలో చేస్తున్న ఆందోళనలను గులాబీ బాస్ కెసిఆర్ ఖాతరు చేయడం లేదు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వం ఉన్నా..ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది ఓ విధానంగా మారింది. తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా..తమకు అనుకూల మైన విధానాలను అవలంబిస్తూ ప్రజా సంక్షేమం అన్న ముసుగు కప్పి అధికారం చెలాయిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు అయినా, జాతీయ పార్టీలు అయినా, కమ్యూనిస్టులు అయినా భారతగడ్డపై ప్రజల కోసం పాటుపడే పార్టీలు కావని తేలి పోయింది. మన పాలకులు బ్రిటిషర్ల కన్నాదారుణమైన అణచివేత విధానాలను అలవర్చుకున్నారు. వారి కన్నా కొంచెం కనికరముండేదేమో..అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధి నేటి పాలకులకు లేకపోవడం విచారకరం. విశాఖ ఉక్కు కోసం ఓవైపున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నా.. కేంద్రానికి మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదు. పైగా విశాఖ ఉక్కును అమ్మేస్తామని, 100శాతం పెట్టుబడులు ఉపసంహరి స్తున్నామని నిస్సిగ్గుగా ప్రకటించి.. ముందుకు కదిలారు. విశాఖ ఉక్కు వ్యవహారంపై రాష్ట్రప్రభుత్వానికి సంబంధం లేదని కూడా స్పష్టం చేశారు. మెరుగైన ఉత్పత్తి కోసమే తమ నిర్ణయాన్ని మోడీ సర్కార్ సమర్థించుకుంటోంది. విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలన్న కేంద్రప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాలనే సంకల్పం వైసీపీ ప్రభుత్వానికి ఏ కోశాన కూడా లేదు. విశాఖ రైల్వేజోన్ గాలికి పోయింది. ప్రత్యేక హోదా ఊసే లేదు. అయినా ప్రజలకు ఆ స్పృహ కూడా లేదు. ఉన్నా పోరాడే శక్తి లేదు. పోరాడినా పోయేవి ప్రాణాలే తప్ప మరోటి కాదని పాలకులు తేల్చేశారు. మొత్తంగా ఇప్పుడు విశాఖ ఉక్కు కోసం ఎంత ఉద్యమించినా లాభం లేదని గ్రహించాలి. ప్రధాని మోడీ తీరుతో ప్రభుత్వం ప్రైవేట్ రంగానికి దాసోహంగా మారింది. వారి ప్రయోజనాలే ప్రాధాన్యంగా మారాయి. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు కట్టుబడి ఉందన్న మోడీ నిర్ణయాల మేరకు పాలన సాగిస్తున్నారు. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు కూడా వ్యతిరేకించే సాహసం చేయడం లేదు. ఎపిలో సిఎం జగన్ తన అక్రమాలతో ఎలాంటి దుందుడుకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. కేంద్రానికి వ్యతిరేకంగా పోరాడే శక్తి లేదు. పోరాడితే పదవి పోతుందే తప్ప విశాఖ ఉక్కు ప్రైవేటీకణ ఆగదనీ తెలుసు. అధికారా లను తన గుప్పిట్లో పెట్టుకున్న ప్రధాని మోడీ ఎవరినీ లెక్క చేసేంత స్థాయిలో లేరు. అలాగే బిజెపితో తన నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడేవారిని లేకుండా చేసుకున్నారు. ఈ క్రమంలో వ్యాపార సంస్థలు చేతులు మారిపోతున్నాయి. మోడీ..తన హయాంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక ఉద్యామలపై మాట్లాడడం లేదు. ప్రాంతీయ పార్టీలది ఓ రకమైన అవినీతి అయితే..మోడీది మరో తరహా దోపిడీగా చూడాలి. ఎవరికి వారు తమ పరిధిలో దందాలను చేస్తున్నారే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదు. వారి ఆందోళనలను పట్టించుకోవడం లేదు. అందుకు అమరావతి, రైతు ఉద్యమం నిదర్శనంగా చూడాలి. ప్రజాందోళనలను పట్టించుకోక పోవడం అన్నది కెసిఆర్ రాకతో మొదలయ్యిందనే చెప్పాలి. ప్రజాందోళనలు పట్టించుకోక పోవడం, ఖాతరు చేయకపోవడం అన్నది అలవాటుగా చేసుకున్నారు. ఎన్నికలప్పుడు ప్రజలు గొర్రెల్లాగా ఓట్లు వేస్తారని కూడా ప్రగాఢమైన నమ్మకం తో ఉన్నారు. ప్రజల ఆందోళనలతో ప్రభుత్వాలను నిలదీ యడం సాధ్యం కాదని కూడా ప్రజలు గుర్తించా లి. ఓటు వేసే సమయంలో పడ్డ కక్కుర్తి కారణంగా ప్రజలు మోసపోతున్నామని గుర్తించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుంది. నిజాయితీ కలిగిన నేతలను గుర్తించాలి. దేశంలో బిజెపి కూడా మోస పూరిత విధానాలతో ప్రజలను వంచించడం ద్వారా తన పతనాన్ని తానే కొని తెచ్చుకుంటోంది. అది గమనించి బిజెపి పెద్దలు సర్దుకోకుంటే మునిగేది బిజెపి పుట్టి అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కేసులు, ఇడి దాడులు కూడా అక్రమార్కులకు వణుకు పుట్టేదిగా ఉండాలి తప్ప...రాజకీయ కక్షసాధింపుగా ఉండరాదు.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ప్రైవేటీకరణ కుట్రలకు రెక్కలు

### బిజెపిలో ఎదురులేని నేతగా మోడీ ◆ దేశానికి ప్రమాదకరంగా బిజెపి విధానాలు



న్యూఢిల్లీ, మార్చి 9 (సమ సమాజం): ప్రైవేటీకరణ అన్నది ఇప్పుడు మోడీమంత్రంగా మారింది. గతంలో ఎప్పుడు కూడా ఇలా ఇంతగా బరితెగింపు విధానాలు చేసిన ప్రభుత్వాలను చూడలేదు. మోడీ మెల్లగా తన విధానాలు అమల్లోకి తెస్తున్న తీరు పరాకాష్టకు చేరింది. నిస్సిగ్గుగా ప్రజాందోళనలు పట్టించుకోకుండా.. ఉద్యోగాలను భర్తీ చేయకుండా, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలంటూ మోడీ చెప్పిన మాటలు వెనక్కి పోయాయి. కాశ్మీర్ నుంచి కన్యాకుమారీ వరకు రాజ్యస్థాపన చేయాలన్న ఆలోచనల వెనక ప్రజాసంక్షేమం కన్నా దోపిడీ ఆలోచనలు ఉన్నాయా అన్న ఆందోళన కలుగుతోంది. ఉద్యమాల వెనక ఉన్న ప్రజల ఆందోళనలను పాలకులు గుర్తించడం లేదు. దానికి రాజకీయ రంగులు పులిమి పక్కకు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. పోరాటాల ప్రాధాన్యతను చాలామంది గుర్తించడంలేదు. మన దేశంలో జరిగిన జాతీయోద్య మం మన కళ్ళ ముందు ఉన్న ఉదాహరణ. స్వాతంత్ర్య పోరాటాన్ని ఘనంగా చాటాలని చెబుతున్న ప్రధాని మోడీ మాత్రం ప్రజల ఆందోళనలను మాత్రం పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలు చెప్పి ఓట్లడిగితే బాగుంటుంది. వారికి తమ ప్రైవేటీకరణ విధానాలు ముందే చెప్పాలి. ఇకపోతే బిజెపి చేస్తున్న ఆ దురాగతాలను సొంత పార్టీ లేదా ఆర్ఎస్ఎస్ అడ్డుకోక పోతే మోడీకి అడ్డూ అదుపు లేకుండా దేశంలోని సంస్థలను అమ్మేయడం ఖాయంగా కనిపిస్తోంది. పార్టీలో తనకు అనుకూలమైన వాతావరణం సృష్టించుకున్న తరవాతనే ప్రధాని మోడీ తన ఆలోచనలను కార్యరూపంలో పెడుతున్నారు. ఇలా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ పోతే ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. మోడీ ఆలోచనల వెనక కార్పోరేట్ శక్తులు ఉన్నాయని చెప్పడానికి ఏ మాత్రం సందేహం అవసరం లేదు. కుక్కను చంపడానికి పిచ్చిదని ముద్ర వేసినట్లుగానే ..పిఎస్‌యూల మూతకు నష్టాల నష్టాల బూచిని చూపుతున్నారు. సమర్థ నాయకుడిగా మోడీ ప్రచారం చేసుకుంటూనే...ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్మడం చూస్తుంటే కేవలం కార్పోరేట్లకు లబ్ది చేకూర్చడం కాక మరోటి కాదు. పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో దేశానికి అన్నం పెడితే మోడీ సున్నం పెడుతున్నారని విపక్షాలు మండిపడుతున్నాయి. అయితే లాభాలతో పట్టాలకు ఎక్కించే ప్రయత్నం చేయకుండా తెగనమ్మడం అన్న సంస్కృతి కేవలం థర్డ్ పార్టీకి లబ్ది చేకూర్చమే అన్నది అందరికీ తెలుసు. ప్రైవేటు రంగంతో ఇతోధిక పెట్టుబడులు తరలివస్తాయని, ప్రపంచస్థాయి ఉత్తమ ప్రమాణాలు అమలవుతాని తీయగా చెబుతున్నారు. అలంకార ప్రాయంగా ఉన్న పిఎస్‌యూల వాటాల అమ్మకాలతో వచ్చే అపరిమిత ధనం ప్రజా అవసరాల ప్రాజెక్టులకు మళ్లించేందుకు వీలుంటుందని నమ్మబలుకుతున్నారు. బొగ్గు, పెట్రోలియం, ఇతర ఖనిజాల, బ్యాంకింగ్, బీమా, ఆర్థిక సేవల రంగాలలో కూడా ప్రభుత్వ వాటా అత్యల్పం అవుతుందని, వీటి భారీ ప్రైవేటీకరణ తప్పదని తేల్చి చెప్పారు. మొత్తంగా ఇప్పుడు ప్రధాని నిర్ణయమే ఇక ఫైనల్. దీనిని వ్యతి రేకించే సత్తా విపక్షాలకు గానీ, స్వపక్ష బిజెపికి గానీ లేదు. చోద్యం చూడడం ప్రజలవంతు కానుంది. చమురు సహజ వాయువులు, విద్యుత్ రంగాలకు సంబంధించి కూడా ఇటువంటి సద్వినియోగానికి రాని పిఎస్‌యూలు కూడా ఉన్నాయి. వీటిని విక్రయించడం ద్వారా దాదాపుగా రెండున్నర లక్షల కోట్ల రూపాయల వరకూ పెట్టుబడుల అవకాశాలు వస్తాయని మోడీ ప్రకటించడం కూడా నమ్మ శక్యంగా లేదు. ప్రజల దృష్టి మరల్చడానికి విపరీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం మొదలుపెట్టడం ఇప్పుడు వెన్నతో పెట్టిన విద్యగా చేసుకున్నారు.

# ఇడి విచారణను ధైర్యంగా ఎదుర్కొంటాం

**బిఆర్ఎస్‌ను కూల్చే కుట్రలు ఫెయిల్‌తో నోటీసులు**
**తెలంగాణ బిడ్డలం వెరిచేది లేదన్న ఎమ్మెల్సీ కవిత**
**మోడీ పాలనా వైఫల్యాలపై ఘాటు విమర్శలు**



న్యూఢిల్లీ, మార్చి 9 (సమ సమాజం): లిక్కర్ స్కామ్‌లో ఈడీ విచారణకు వంద శాతం సహకరిస్తాను.. తానే ఈడీ ముందుకు ధైర్యంగా వచ్చి, విచారణ ఎదుర్కొంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ బిడ్డనని, ఎలాంటి బెదిరింపులకు లొంగబోమని అన్నారు. ఢిల్లీలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. తాను విచారణకు సహకరిస్తాన్న కవిత ..ఎమ్మెల్యేల ఎర కేసులో బీఎల్ సంతోష్ సిట్ ముందుకు ఎందుకు రావడం లేదని ఎదురు ప్రశ్నించారు. సిట్ ముందుకు వచ్చేందుకు బీఎల్ సంతోష్‌కు భయమెందుకు..? అని కవిత ప్రశ్నించారు. బీజేపీ నేతలు, బీజేపీలో చేరిన నేతలపై ఈడీ, సీబీఐ కేసులు ఉండవు. బీజేపీని ప్రశ్నించిన విపక్షాలపై దర్యాప్తు సంస్థలతో దాడులు, కేసులు పెడుతారు. తమ వైపు సత్యం, ధర్మం, న్యాయం ఉంది. ఏ విచారణనైనా ధైర్యంగా ఎదుర్కొంటాం అని కవిత తేల్చిచెప్పారు.ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ అధికారులే తమ ఇంటికి రావచ్చని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఒక వేళ ఈడీ ఇంటికి రానంటే తానే ఈడీ అధికారులు ఎదుట హాజరవుతానని చెప్పారు. ఇలాంటి కేసుల్లో మహిళలను ఇంట్లోనే విచారిస్తారని గుర్తు చేశారు. కుదరక పోతే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అయినా విచారిస్తారని తెలిపారు. కానీ కావాలనే తనను ఢిల్లీకి పిలిచారని,2023, మార్చి11వ తేదీన ఉదయం 11న ఈడీ విచారణకు హాజరవుతానని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తమను ఇబ్బంది పెట్టేందుకే ఈడీని ప్రయోగిస్తోందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. ఏడాది చివరి వరకు తెలంగాణలో ఎన్నికలున్నాయని..అందుకే ప్రధాని మోడీ తమను టార్గెట్ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు ఉన్నా మోడీ వచ్చే ముందు ఈడీ రావడం కామన్ అని చెప్పారు. అందుకే తమను భయపెట్టేందుకే బీజేపీ ప్రభుత్వం ఈడీని తమపై ప్రయోగించిందన్నారు. తనను మాత్రమే కాదు..తనతో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర నేతలు సహా 15 మందిని బీజేపీ ప్రభుత్వం విచారణ పేరుతో వేధిస్తోందన్నారు. దేశంలో డబుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఇందులో ఓ ఇంజన్ ప్రధాని మోడీ అయితే... మరో ఇంజన్ అదానీ అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేయడంలో శ్రద్ధ చూపెడుతున్న మోడీ..దేశంలో సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. గాంధీజీ పుట్టిన దేశంలో ప్రస్తుతం అబద్దాలు రాజ్యమేలుతున్నాయని చెప్పారు. మోడీ ఎంత భయపెట్టినా..భయపడే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని కేసులు పెట్టినా..పోరాటం చేస్తామని..న్యాయ వ్యవస్థపై నమ్మకముందున్నారు. మోడీ వన్ నేషన్.. వన్ ఫ్రెండ్ స్కీమ్ అమలు చేస్తున్నారు అని కవిత మండిపడ్డారు. బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అవుతుంది. మహిళా బిల్లు ఆందోళన అనగానే తనకు ఈడీ నోటీసులు ఇచ్చారు. వంట గ్యాస్ ధరలపై మరొకరు గళమెత్తితే వాళ్లకు కూడా ఈడీ నోటీసులు ఇస్తారు. కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే దర్యాప్తు సంస్థలను పంపుతున్నారు అని కవిత ధ్వజమె త్తారు. నవంబర్, డిసెంబర్‌లో తెలంగాణలో ఎన్నికలు రావొచ్చు అని కవిత పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించడం బీజేపీ విధానం. తమ పార్టీ నేతలను భయభ్రాంతులకు గురి చేయడమే బీజేపీ లక్ష్యం. తమ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కేంద్రం లక్ష్యంగా చేసుకుంది. దర్యాప్తు సంస్థలతో తమపై దాడులు చేయిస్తోంది. ఈడీ, సీబీఐ, ఐటీ బెదిరింపులకు పాల్పడుతోంది అని కవిత తెలిపారు. ఈడీ విచారణకు వంద శాతం సహకరిస్తానని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ నేతలను వేధించడం కేంద్ర దర్యాప్తు సంస్థలకు అలవాటుగా మారిందని కవిత విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేశారని, అది సాధ్యం కాకపోవడంతో తనను టార్గెట్ చేశారని కవిత చెప్పుకొచ్చారు. ఈ కుట్రలను రాజకీయంగా తిప్పికొడతామన్న కవిత మద్యం కుంభకోణం దర్యాప్తుపై అంత తొందర ఎందుకని ఆమె ప్రశ్నించారు. మహిళలను ఇంటిలో విచారించాలని, కావాలంటే నిందితులను ఇంటికి తీసుకురావాలని ఈడీని కోరానని ఆమె మీడియాకు వెల్లడించారు. రెండు రోజుల సమయమైనా తనకు ఇవ్వరా అని ఆమె నిలదీశారు.

# మహిళా బిల్లు కోసమే మా పోరాటం

**27 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా పట్టింపు లేదు**
**పూర్తి మెజార్టీ ఉన్నా హామిని విస్మరించిన మోడీ**
**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**
**మహిళా బిల్లు తేవడంలో సోనియాది కీలకపాత్ర**



న్యూఢిల్లీ, మార్చి 9 (సమ సమాజం): మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదించాలనేది తమ ప్రధాన డిమాండ్ అని భారత్ రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత అన్నారు. 27 ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాటం చేస్తున్నారని.. ఎన్ని ప్రభుత్వాలు మారినా బిల్లుకు మాత్రం ఆమోదం రాలేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసమే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్నామని తెలిపారు. 2014, 2018 ఎన్నికల్లోనూ బిల్లుపై బీజేపీ హామీ ఇచ్చింది. 300కు పైగా ఎంపీ స్థానాలు బీజేపీకి ఇచ్చినా బిల్లు ఆమోదించలేదు. మహిళా బిల్లుపై నోరు విప్పకుండా.. బిల్లు అంశాన్ని కోల్డ్ స్టోరేజీలో పెట్టిందని విమర్శించారు. ఈనెల 10న మహిళా బిల్లుపై దీక్ష చేస్తామని మార్చి 2న పోస్టర్ రిలీజ్ చేశాం. మా దీక్షకు మద్దతిస్తూ విపక్షాలు ముందుకొచ్చాయి. సిపిఎం అగ్రనేత సీతరాం ఏచూరి దీక్షను ప్రారంభిస్తారని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా బిల్లు కోసం 27 ఏళ్లుగా పోరాటం జరుగుతోందని కవిత చెప్పారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా బిల్లు ఆమోదం పొందలేదన్నారు. 2014, 2018 మహిళా బిల్లుపై బీజేపీ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని కవిత గుర్తు చేశారు. మహిళా బిల్లును కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారని విమర్శించారు. మహిళా బిల్లు ఆమోదం కోసం ఈ నెల 10న ఢిల్లీలో నిరాహార దీక్ష చేపడతానని, రేపటి ధర్నాలో 18 పార్టీలు పాల్గొంటాయని ఆమె చెప్పారు. పూర్తి మెజార్టీతో గెలిపించినా మహిళా బిల్లుపై బీజేపీ మాట తప్పిందని, మహిళా బిల్లుపై రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు తేవడంలో సోనియా పాత్ర అమోఘమని కవిత చెప్పారు. మార్చి 10న దీక్ష చేస్తామనగానే 9న విచారణకు రావాలని ఈడీ సమన్లు ఇచ్చింది. ధర్నాకు సంబంధించి ముందస్తు కార్యక్రమాల వల్ల 11న వస్తానని చెప్పా. మహిళలను ఇంటికొచ్చి విచారించాలనే చట్టం చెబుతోంది. మహిళలను విచారించే విధానాలకు విరుద్ధంగా నన్ను విచారణకు పిలిచారు. మా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కేంద్రం లక్ష్యంగా చేసుకుందన్నారు.

# టీఎస్ పీఈసెట్ - 2023 షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,మార్చి 9 (సమ సమాజం): టీఎస్ పీఈసెట్ - 2023 షెడ్యూల్ విడుదలైంది. బీపీఎడ్ డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే టీఎస్ పీఈసెట్ నోటిఫికేషన్ ఈ నెల 13న విడుదల కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, శాతవాహన యూనివర్సిటీ వీసీ, టీఎస్ పీఈసెట్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్ మల్లేశ్, మహాత్మాగాంధీ, పాలమూరు యూనివర్సిటీల వీసీలు గోపాల్ రెడ్డి, లక్ష్మీకాంత్ రాథోడ్ కలిసి విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 15 నుంచి మే 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఎస్సీ, ఎస్టీలకు రూ. 500, మిగతా కేటగిరిల వారికి రూ. 900గా ఫీజు నిర్ణయించారు. ఆలస్యం రుసుం రూ. 500తో మే 15 వరకు, రూ. 2000తో మే 20 వరకు, ఆలస్య రుసుం రూ. 5 వేలతో మే 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 26 నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. జూన్ 1 నుంచి 10వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు నిర్వహించ నున్నారు. జూన్ మూడో వారంలో ఫలితాలను విడుదల చేయనున్నారు. తదితర వివరాల కోసం వెబ్‌సైట్‌ను తెలుసుకోవాలన్నారు.

# 15, 16 తేదీల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలు

**వెబ్‌సైట్‌లో అందుబాటులోకి హాల్ టిక్కెట్లు**

హైదరాబాద్,మార్చి 9 (సమ సమాజం): ఈ నెల 15, 16 తేదీల్లో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ హాల్ టికెట్లను టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. 5వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జీఎస్ పేపర్, మధ్యాహ్నం 2:30 నుంచి 5 గంటల వరకు స్జబెక్టు పరీక్ష నిర్వహించనున్నారు. 16వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కూడా సబ్జెక్టు పరీక్ష నిర్వహించనున్నారు. 185 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తున్నారు. తదితర వివరాల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని సూచించారు.


## గుండెపోటుతో కుప్పకూలిన సమోసాల వ్యాపారి

**అక్కడిక్కడే మరణించిన వృద్ధుడు**

చీరాల, మార్చి 9 (సమ సమాజం): చీరాల పట్టణంలో శివ అనే వృద్ధుడు గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తీవ్రమైన గుండెపోటుతో నడిరోడ్డుపైనే హఠాన్మరణం చెందాడు. దశాబ్దాలుగా సమోసాలు అమ్ముకుంటూ జీవనం సాగించే శివ అదే పనిపై తిరుగుతూ రైల్వే స్టేషన్ రోడ్డులోని ఓ షాపింగ్ మాల్ వద్దకు రాగానే కుప్పకూలిపోయాడు.

# భారత రాష్ట్ర సమితి ఆవిర్భావం

### జ్వాల ఆంగ్ల పుస్తకాన్ని ఆవిష్కరించిన కెసిఆర్




హైదరాబాద్, మార్చి 9 (సమ సమాజం): జెనిసిస్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ భారత్ రాష్ట్ర సమితి తొలి ఆంగ్ల పుస్తకాన్ని గురువారం ప్రగతి భవన్ లో సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆవిష్కరించారు. జాతీయ రాజకీయాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఐదు సంవత్సరాలుగా చేసిన మేధోమథనానికి దర్పణంగా.. సీపీఆర్వో వనం జ్వాలా నరసింహారావు ఈ పుస్తకాన్ని రచించగా.. తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ ప్రచురించారు. పుస్తకావిష్కరణ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జ్వాలా నరసింహారావు, జూలూరీ గౌరీశంకర్‌ను అభినందించారు. 2018 మార్చి 3న ప్రగతిభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. జాతీయ రాజకీయాల్లో రావాల్సిన గుణాత్మక మార్పు ఆవశ్యకతను వివరించారు. ఆ మార్పు కోసం అవసరమైతే, ప్రజలు కోరుకుంటే తాను జాతీయ రాజకీయాల్లోకి వస్తానన్న అభీష్టాన్ని సైతం వెలిబుచ్చారు. అప్పటి నుంచి గత ఐదు సంవత్సరాలుగా వివిధ సందర్భాల్లో వివిధ వేదికల మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల ప్రస్తావన దరిమిలా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి.. 2023 ఫిబ్రవరి 5న నాందేడ్‌లో జరిగిన బీఆర్ఎస్ సభ వరకు 35 వ్యాసాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. కాగా, బీఆర్ఎస్ ఆవిర్భావ, ఆరోహణా క్రమాన్ని మాత్రమే కాకుండా, వర్తమాన జాతీయ రాజకీయాల గురించి పరిశోధనా దృక్పథంతో అధ్యయనం చేసే వారికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడనున్నది.

# టీఎస్ కాస్ట్ - బాసర ఆర్జీయూకేటీ మధ్య ఎంవోయు

### నిర్మల్ జిల్లాను ఐటీ,ఇన్నోవేషన్ హబ్‌ఆ తీర్చిదిద్దుతాం ● ఒప్పందం సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, మార్చి 9 (సమ సమాజం): టీఎస్ కాస్ట్ - బాసర ఆర్జీయూకేటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం తో విద్యారంగంలో శాస్త్ర, సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా బోధన, పరిశోధన అవకాశాలను మరింత అన్వేషించడానికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తుండడంతో క్యాంపస్ క్రికూట్‌మెంట్‌తో అవుట్ క్యాంపస్‌లో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు. ఆర్జీయూకేటీ సహకారంతో నిర్మల్ జిల్లాను ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. గురువారం అరణ్య భవన్‌లో టీఎస్ కాస్ట్ (తెలంగాణ స్టేట్ కౌన్సిల్ అఫ్ సైన్స్ / టెక్నాలజీ) బాసర ఆర్జీయూకేటీ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. మంత్రి ఇంద్రకరరెడ్డి, ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వీ వెంకట రమణ సమక్షంలో ఒప్పందపత్రంపై టీఎస్ కాస్ట్ మెంబర్ సెక్రెటరీ ఎం నగేశ్, ఆర్జీయూకేటీ డైరెక్టర్ సతీశ్ కుమార్ ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. సందర్భంగా మంత్రి మంత్రి మాట్లాడుతూ అవగాహన ఒప్పందం వల్ల టీఎస్ కాస్ట్ , బాసర ఆర్జీయూకేటీ రెండూ ఉమ్మడి ఆసక్తి ఉన్న రంగాలైనా పరిశోధన, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రయోగశాల నుంచి సాంకేతికతలను జోడిస్తూ ఉమ్మడి రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను నిర్వహించడమే కాకుండా సెమినార్లు, సమావేశాలు, వర్క్‌షాప్‌లు నిర్వహించ డానికి టీఎస్ కాస్ట్ ద్వారా ఆర్జీయూకేటీ.. యూజీ, పీజీ విద్యార్థులకు మార్గనిర్దేశర చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాస్త్ర, సాంకేతికతను పయోగించుకోవడం, విద్యార్థుల్లో వీటిపై మరింత ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతోగానో దోహద పడుతాయని పేర్కొన్నారు. అవగాహన ఒప్పందంతో పరిశోధన కార్యకలాపాలు మెరుగుపరడతాయని, విద్యార్థులకు, అధ్యాపకులకు నూతన ఆవిష్కరణలకు ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్దేశనర, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో బాసర ఆర్జీయూకేటిటీ మౌలిక వసతులు ఎంతో మెరుగుపడ్డాయన్నారు. ప్రశాంత వాతావరణం లో విద్యార్థులు అభ్యసిస్తున్నారని తెలిపారు. అదే విధంగా ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వీ వెంకట రమణ, డైరెక్టర్ పీ సతీశ్ కుమార్ పని తీరు బాగుందన్నారు. అనంతరం వీసీ వెంకటరమణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఆవిష్కరణలను ప్రోత్సహించడం, అంకుర సంస్థల ఏర్పాటుకు ఆర్జీయూకేటీ కృషి చేస్తుందన్నారు. దీంట్లో భాగంగానే నిర్మల్ జిల్లాలో ఆర్జీయూకేటీకి అనుబంధంగా నిర్మల్ ఇన్నోవేషన్ హబ్ (ఔఐఊ)ను ఏర్పాటు చేస్తామని, నిజామాబాద్‌తో పాటు నిర్మల్ జిల్లాలో కూడా డిజైన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.

# అవి ఇడి సమన్లు కాదు.. మోడీ సమను

## డబుల్ ఇంజన్ అంటే మోడీ..ఆదానీ



- వరుసగా మంత్రులు, నేతలపైనా దాడులు
- తెలంగాణలో బిఆర్ఎస్‌ను అస్థిర పరచే కుట్ర
- విపక్షాలపైనే 90 శాతం దాడులు
- దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న తీరు దారుణం
- ఆదానీకి బినామీగా మోడీ అన్నదే నిజం
- ఆదానీ సంస్థల్లో అవినీతిపై నోరు మెదపని మోడీ
- ఆదానీ పోర్టుల్లో డ్రగ్స్ దొరికినా చలనం లేదు
- నిబంధనలకు విరుద్ధంగా ఆదానికీ ఆరు ఎయిర్‌పోర్టులు
- మీడియా సమావేశంలో మోడీని ఏకిపారేసిన కెటిఆర్

(మొదటి పేజి తరువాయి) కుమార్, శ్రీనివాస గౌడ్, ఎంపి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ పాల్గొన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు పంపడంపై తెలంగాణ మంత్రి, కవిత సోదరుడు కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తమ మంత్రులపై ఇప్పటికే ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు చేశారని.. బీజేపీ దర్యాప్తు సంస్థలను ఇలా ఉసిగొల్పుతోందని తీవ్ర ఆరోపణ చేశారు. తెలంగాణ భవన్‌లో మంత్రులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కవితకు పంపింది ఇడి సమన్లు కాదని ... మోదీ సమన్లని మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏదో జరుగుతోందని భయానక పరిస్థితులు సృష్టిస్తున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. నీతిలేని పాలకుల అవినీతి ప్రభుత్వంగా కేంద్రం మారిందని, మోదీ చేతుల్లో ఈడీ కీలుబొమ్మ, సీబీఐ తోలుబొమ్మ అని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. అదానీ మోదీ బినామీ అని చిన్నపిల్లాడిని అడిగినా చెబుతాడని మంత్రి వ్యాఖ్యానిం చారు. అదానీ పోర్టులో వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికినా చర్యలు లేవని, నిబంధనలకు విరుద్ధంగా 6 పోర్టులను అదానీకి ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. ఎల్ఐసీ డబ్బులు ఆవిరైతే ప్రధాని ఉలకడు.. పలకడని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలో ప్రతిపక్షాలు అనేవి లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారని, ఈడీ, సీబీఐ విపక్షాలపైనే 90 శాతం దాడులు చేశాయని కేటీఆర్ విమర్శించారు. ప్రధాని మోదీ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని మంత్రి కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో గత 8 ఏండ్లుగా జరుగుతున్న ప్రహసనంలో భాగంగా ఇవాళ అయితే జుమ్లా లేకపోత ఆమ్లా అనే విధానంలో మోదీ ప్రభుత్వం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. నామా నాగేశ్వర్ రావు మీద ఈడీ దాడులు చేయించింది. వద్దిరాజు రవిచంద్రపై సీబీఐ దాడులు చేసింది. పార్థసారథి రెడ్డి, మన్నె శ్రీనివాస్ రెడ్డిపై ఐటీ దాడులు చేయించారు. ఎమ్మెల్సీ రమణపై ఈడీ విచారణ జరిపారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డిని ఈడీ విచారించింది. మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ ఐటీని ఉసిగొల్పింది. అక్కడ చేయగలిగింది ఏమీ లేక.. కేసీఆర్ నాయకత్వంలో దేశంలో బీఆర్ఎస్ పురోగమిస్తున్న విధానం, తెలంగాణలో ఒక అజేయమైన శక్తిగా ఎదిగిన విధానాన్ని గమనించిన తర్వాత ఎమ్మెల్సీ కవితకు కూడా ఈడీ సమన్లు పంపింది. ఇవి ఈడీ సమన్లు కాదు.. కచ్చితంగా మోదీ సమన్లు. ఇది రాజకీయంగా చేసే చిల్లర ప్రయత్నం. సీబీఐ, ఈడీ, ఐటీ కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలాగా మారాయాని కేటీఆర్ ధ్వజమెత్తారు. నీతిలేని పాలనకు నిజాయితీ లేని దర్యాప్తు సంస్థలకు ఈ రోజు పర్యాయపదంగా మారింది ఎన్డీఏ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శిం చారు. ప్రతిపక్షాలపై కేసుల దాడి.. ప్రజలపై ధరల దాడి.. ఇవి తప్ప వీరు సాధించింది ఏమీ లేదు. కేంద్రాన్ని, ప్రధాని మోదీని ఒక్కటే అడుగుతున్నా. గౌతమ్ అదానీ ఎవరి బినామీ..? ఆయన మోదీ బినామీ అని చిన్న పిల్లగాడు కూడా చెప్తాడు. అదానీపై హిండెన్ బర్గ్ సంస్థ రిపోర్టు ఇచ్చినా కేంద్రం మాట్లాడలేదు. ఎల్ఐసీ, ఎస్బీఐకి చెందిన రూ. 13 లక్షల కోట్ల డబ్బులు ఆవిరైనా.. ఈ దేశ ప్రధాని ఉలకడు పలకడు. ఆర్థిక మంత్రి స్పందించరు. బినామీని కాపాడుకునే బాధ్యత వారిపై ఉంది కాబట్టి స్పందించడం లేదు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఒక వ్యక్తికి అనుకూలంగా నిబంధనలు మార్చి అదానీకి ఆరు ఎయిర్‌పోర్టులు ఇచ్చి దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. అవినీతికి పాల్పడే అదానీ మీద ఏ కేసు ఉండదు. అదానీకి చెందిన ముంద్రా పోర్ట్‌లో 21 వేల కోట్ల విలువ చేసే హెరాయిన్ దొరికితే కేసు కాలేదు. అదానీని విచారించే దమ్ము దర్యాప్తు సంస్థలకు ఉందా..? అని కేటీఆర్ నిలదీశారు. బీజేపీలో చేరగానే కేసులన్ని ఏమై పోతున్నా యని కేటీఆర్ ప్రశ్నించారు. సుజనా చౌదరి, సీఎం రమేశ్ బీజేపీలో చేరగానే కేసులన్ని మాయమై పోయాయి. సుజనా చౌదరిపై 6 వేల కోట్ల కేసు ఏమైంది. ఈ దేశంలో ఏం జరుగుతుంది. అదానీపై శ్రీలంక ఆరోపణలపై మోదీ సమాధానం చెప్పాలి. బీబీసీ మీద దాడి చేసిన వ్యక్తి.. మీరేంత అని ఇండియా మీడియాపై మోదీ అహంకారం ప్రదర్శిస్తున్నారు. జీ టూ జీ అంటే గవర్నమెంట్ టూ గవర్నమెంట్ కాదు.. గౌతం అదానీ టూ గొటబాయ డీల్ అని శ్రీలంక ప్రతినిధి అన్నారని కేటీఆర్ తెలిపారు. 2014 తర్వాత ప్రతిపక్షాలపై 5,422 ఈడీ కేసులు నమోదు అయ్యాయ అని కేటీఆర్ తెలిపారు. 23 కేసుల్లో మాత్రమే తీర్పు వచ్చింది. ప్రతిపక్షాలు లేకుండా చేయాలనేదే మోదీ ప్రధాన ఉద్దేశం. కాంగ్రెస్ మీద 24, టీఎంసీ 19, ఎన్సీపీ 11, శివసేన ఉద్ధవ్ థాక్రే 8 కేసులు నమోదు అయ్యాయి. డీఎంకే 6, బీజేడీ మీద 6 ఈడీ కేసులు నమోదు అయ్యాయని వివరించారు. కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు. అతనిపై ఎలాంటి కేసులు నమోదు కాదు. నేను బీజేపీ ఎంపీనని ఒకాయన డైరెక్ట్ కామెంట్ చేశాడు. తనపై ఈడీ దాడులు జరగవని స్పష్టం చేశారు. 8 ఏండ్ల పాలనలో 9 రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చిన మాట వాస్తవం కాదా..? పెద్ద ఎత్తున పార్టీలను చీల్చిన మాట నిజం కాదా..? డబుల్ ఇంజిన్ అంటే దేశానికి అర్థమైంది. ఒక ఇంజిన్ మోదీ, ఇంకో ఇంజిన్ అదానీ. అడ్డమైన దొంగ సొమ్ముతో ప్రజల పక్షాన నిలబడ్డ పార్టీలను చీల్చి, లొంగని వారిపై ఈడీ, సీబీఐ దాడులు చేయించాలి.. అదేపనిగా పెట్టుకున్నారు. మునుగోడులో ఒక వ్యక్తికి 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చింది వాస్తవం కాదా.. దీనిపై ఇప్పటి వరకు జవాబు చెప్పే దమ్ము బీజేపీ నాయకుడికి ఉందా..? విదేశాల్లో బొగ్గును ఎందుకు కొనాలి.. అని సీఎం కేసీఆర్, యూపీ సీఎం కేంద్రాన్ని అడిగితే ఇంత వరకు స్పందన లేదు. కర్ణాటకలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఉందని పత్రికలు చెబుతున్నాయి. మోదీ అదానీ స్నేహం గురించి అందరికీ తెలుసు అని కేటీఆర్ తెలిపారు.

# కవిత అభ్యర్థనకు స్పందించిన ఇడి



(మొదటి పేజి తరువాయి) కవిత బుధవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. గురువారం విచారణకు రావాలని ఈడీ పంపిన నోటీసులకు ఇప్పటికే కవిత సమాధానం ఇచ్చారు. 9, 10 తేదీల్లో ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా 11వ తేదీన విచారణకు హాజరవుతానని బుధవారం రాత్రి ఆమె ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా మహిళా రిజర్వేషన్ల బిల్లు పై ఒకరోజు దీక్ష చేయనున్నారు. శనివారం నాడు ఈడి ముందు విచారణకు హాజరుకానున్నట్లు ప్రకటిం చారు. చట్టసభల్లో మహిళకు రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్‌తో ఈ నెల 10న జంతర్‌మంతర్‌లో ధర్నా నిర్వహిస్తున్నానని, ఆ ఏర్పాట్లలో బిజీగా ఉండడం వల్ల తాను రాలేనని కవిత సమాధానం ఇచ్చారు. అయితే ఈ నెల 11న విచారణకు హాజరు కావాలని ఈడీ వెంటనే తాఖీదులు పంపింది. తనకు మరింత సమయం కావాలని కవిత కోరుతున్నారని, అయితే ఈడీ స్పందించడం లేదని అధికార వర్గాలు తెలిపాయి. తొలుత మరింత గడువు కావాలని కోరినప్పటికీ బుధవారం అర్ధరాత్రి ఈ నెల 11నే విచారణకు గతంలో ఆయా కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించే అవకాశం ఉన్నప్పటికీ నేరుగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి పిలవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఒక మహిళను తన నివాసంలో విచారించాలని కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటన్నింటినీ ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదని నిలదీశారు. మహిళా రిజర్వేషన్ల కోసం నిర్వహిస్తున్నట్లు చెబుతున్న ఈ ధర్నాను కవితకు సంఘీభావ సభగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

(మొదటి పేజి తరువాయి) కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించా రని చెప్పారు. ఇదంతా జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో జరగాలని, పారదర్శకంగా, వేగంగా జరగాలని నిర్ణయించామన్నారు. గొర్రెల పంపిణీకి 4 వేల 430 కోట్లు కేటాయించామన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారారిని నిర్ణయం తీసుకున్నామన్నారు. 4 లక్షల ఎకరాల పోడు భూములను అర్హులైన గిరిజనులకు పంపిణీ చేస్తామన్నారు. ఒక లక్షా 53 వేల మంది అర్హులు ఉన్నారన్నారు. ఏప్రిల్ 14వ తేదీన హైదరాబాద్ లో నిర్మించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహిస్తామన్నారు. గ్రామాలు, పట్టణాల నుంచి ప్రజల నుంచి తీసుకొచ్చి.. విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. విగ్రహావిష్కరణ తర్వాత బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. జీవో 58,59 కింద నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నారు. కాశీలో తెలంగాణ భక్తుల కోసం వసతి గృహం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం రూ. 25 కోట్ల నిధులు మంజూరు చేస్తామన్నారు. కేరళ శబరిమలలో తెలంగాణ భక్తుల కోసం వసతి గృహ సముదాయం నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇకపోతే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితబంధు పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే తొలి విడుతలో పలు నియోజకవర్గాల్లోని లబ్దిదారులకు యూనిట్లు అందజేయగా.. త్వరలో రెండో విడత పక్రియను చేపట్టను న్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రకటించారు. దళితబంధులో 1.30 లక్షల కుటుంబాలకు రెండో విడత కింద ఆర్థిక సాయం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. దీనికి సంబంధించి వెంటనే అమలు ప్రక్రియ ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశించారు. దళితబంధుపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. దళితవర్గాలు దేశవ్యాప్తంగా సీఎం కేసీఆర్ వైపు చూస్తున్న పరిస్థితి. అనేక వివిధ రాష్ట్రాల నుంచి అనేక మంది వచ్చి దళితబంధుపై స్టడీ చేసి వెళ్తున్నారు. దళితబంధు పథకం ఆగస్ట్ 16, 2021న ప్రారంభమైంది. ఆ సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్ట్ 16న రాష్ట్రవ్యాప్తంగా దళితబంధు వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు శుభవార్త చెప్పింది. సొంత జాగా ఉండి ఇండ్లు కట్టుకునే వారి 'గృహలక్ష్మి' పథకాన్ని తీసుకువచ్చింది. పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుతలో 4లక్షల మందికి రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. సొంత జాగా ఉండి ఇండ్లు కట్టుకునే వారి 'గృహలక్ష్మి' పథకాన్ని తీసుకువచ్చింది. పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుతలో 4లక్షల మందికి రూ.3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు 'మరో ముఖ్యమైన పథకం డబుల్ బెడ్రూం పథకం. రాష్ట్రంలో ఇంతకు ముందు ప్రభుత్వం డబుల్ బెడ్రూంలు నిర్మించి ప్రజలకు అందిస్తూ రావడం జరిగింది. 4లక్షల్లో ఒక్కో నియోజకవర్గానికి 3వేల చొప్పున 119 నియోజకవర్గాల్లో ఇండ్లు నిర్మించాలని నిర్ణయించాం. అంతే కాకుండా 43వేల ఇండ్లు రాష్ట్ర కోటాలో పెట్టాలని నిర్ణయించాం. నాలుగు లక్షల ఇండ్లకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక పక్రియను ప్రారంభించాలని, ఇండ్ల నిర్మాణాన్ని వెనువెంటనే చేపట్టాలని కేబినెట్‌లో నిర్ణయించాం. ఒక్కో ఇంటికి ప్రభుత్వం రూ.3లక్షలు గ్రాంట్‌గా ఇవ్వాలని నిర్ణయించాం. ఈ రూ.3లక్షలను మూడు దఫాలుగా ఇవ్వడం జరుగుతుంది. ఒక్కో దఫాలో రూ.లక్షల చొప్పున లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. రెండో విడుత గొర్రెల పంపిణీ ఏప్రిల్ నెలలో ప్రారంభించి.. ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆ శాఖ అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. 7.31లక్షల యూనిట్లలో గతంలోనే యూనిట్లు మంజూరవగా.. మిగతా లబ్దిదారులందరికీ ఆగస్టు నాటికి పంపిణీ చేస్తాం. ఈ పక్రియను జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో జరగాలని నిర్ణయించింది. పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమం పూర్తి చేయాలని కేబినెట్ అభిప్రాయపడిందని హరీశ్‌రావు వివరించారు. పోడు భూముల సమస్య చాలా ముఖ్యమైన సమస్య. గతంలోనే సీఎం కేసీఆర్ శాసనసభలో సమస్యపై ప్రకటించారు. అటవీశాఖ అధికారులందరూ పక్రియను పూర్తి చేసి, రాష్ట్రంలోని 4లక్షల ఎకరాలను 1,55,393 మంది అడవి బిడ్డలకు పోడు భూముల పట్టాలు పంపిణీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. ఈ పక్రియ కొనసాగుతున్నది. ఇప్పటి వరకు 1, 55, 393 మందికి 4 లక్షల 903 ఎకరాలకు సంబంధించి పట్టాలు ప్రింటై.. పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. 4 లక్షల ఎకరాల పంపిణీ వెంటనే ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నాం. ఎక్కడైనా మిగిలి ఉంటే.. వారికి సైతం పంపిణీ చేసే పక్రియ కొనసాగుతుంది' అని హరీశ్‌రావు వివరించారు.

# మీరు మోడీని టార్గెట్ చేసే గొప్పోళ్లా

(మొదటి పేజి తరువాయి) గొప్ప కుటుంబం, మనుషులు అయితే కాదంటూ చురకలు అంటించారు. మీకు మీరుగా కేసులో ఇరుక్కుని బీజేపీపై అభాండాలు వేస్తున్నారని.. ఫోన్లు పగలగొట్టింది ఎవరు అని ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ పాలసీలో ఎవరు తలదూర్చారు.. ఎవరు మార్చారు.. ఎవరు స్పెషల్ ఫ్లయిట్స్ లో వెళ్లారు.. ఎవరు డబ్బులు సంపాదించారు అంటూ ఏకిపారేశారు. మహిళా రిజర్వేషన్ల కోసం మాట్లాడే నైతిక హక్కు కల్వకుంట్ల కుటుంబానికి ఉందా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి ఒక చట్టం, సామాన్యులకు ఒక చట్టం ఉంటుందా అని ప్రశ్నించిన కిషన్ రెడ్డి.. మద్యం కేసు బయట పడగానే మహిళా రిజర్వేషన్లు గుర్తొచ్చాయా అని నిలదీశారు. తెలంగాణలో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా పాలించిన మీకు.. రిజర్వేషన్ల గురించి అడిగే హక్కు ఉందా అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన పనికి తెలంగాణ ప్రజలు సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మీరు ఢీల్లీకి వెళ్లి అక్రమ మద్యం వ్యాపారం చేయాలని తెలంగాణ సమాజం చెప్పిందా అని ఆయన ప్రశ్నించారు. మద్యం వ్యాపారం చేసి అక్రమంగా డబ్బులు సంపాదించండి అని తెలంగాణ సమాజం ఏమైన కల్వకుంట్ల కుటుంబానికి చెప్పిందా..? మీరు ఢిల్లీకి వెళ్లండి అక్కడ ఆప్ పార్టీతో కలిసి అక్రమంగా మద్యం వ్యాపారం చేయండని తెలంగాణ ఆడబిడ్డలు మీకు చెప్పారా..? ఈ కుటంబం చేసిన పనితో తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి ఏర్పండింది. లిక్కర్ స్కామ్‌లో మహిళన ఉండటం ఎప్పుడూ చూడలేద న్నారు. అన్నా-చె÷-లలెళ్లు ఇద్దరు కూడా అబద్దాలు మాట్లాడుతున్నారు. కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న సంపాదన సరిపోదని, బయటి రాష్ట్రాల్లో వ్యాపారాలు చేయమని మీకు తెలంగాణ ప్రజలు చెప్పారా..? వ్యాపారంలో లాభాల్లో తెలంగాణ ప్రజలకు, మహిళలకు వాటాలు ఏమైనా ఇచ్చారా..? మరి కేసు అవ్వగానే తెలంగాణ ప్రజల పేరు చెప్పి ఎందుకు మాట్లాడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు.వ్యాపారంలో తప్పులు చేయనట్లయితే ఎందుకు భుజాలు తడుముకుంటున్నారు? ఎందుకు లక్షల రూపాయల విలువైన సెల్ ఫోన్స్ ధ్వంసం చేశారని సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు నోటికి ఏదొస్తే అదే మాట్లాడుతున్నారు. అబద్దాలు ఆడటంలో బీఆర్ఎస్ నేతల్ని మించిన వాళ్లు లేరు. ధర్నా చేస్తున్నారం టూ తనకు ఈడీ నోటీసులు ఇచ్చింది.. మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడే నైతిక హక్కు కల్వకుంట్ల కుటుంబానికి ఉందా..? అంటూ కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మొదటి ఐదు సంవత్సరాలు అధికారం వెలగబెట్టిన కేసీఆర్? ఆయన పార్టీ ఒక్క మహిళ లేకుండా పాలన చేసిన వారికి మహిళా రిజర్వేషన్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మీ మిత్ర పక్షం ఎంఐఎం ముందు ఒప్పించారా..? అంతెందుకు మీకు మిత్ర పక్షంగా ఉన్న ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలు గతంలో పార్లమెంటులో అడ్డుకున్న విషయం మరిచిపోయారా అంటూ విమర్శించారు. ఇవాళ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు కాబట్టే.. ఆ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు రిజర్వేషన్ నాటకం మొదలు పెట్టారు. సానుభూతి కోసం చేస్తున్న డ్రామా మొదలు పెట్టారంటూ ఎద్దేవ చేశారు. ఇదిలావుంటే, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి బీజేపీ నాయకురాలు డీకే అరుణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ కక్ష సాధింపులకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. కవితకు ఈడీ నోటీసులు ఇవ్వడం వెనుక కక్ష సాధింపులు లేవనారు. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని? అధికారంలోకి వచ్చిన వెంటనే అందరిపై కక్ష సాధింపులకు దిగిన కల్వకుంట్ల కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి అందరూ అలాగే చేస్తున్నట్టు అనిపిస్తున్నారని విమర్శించారు.

## ఆరునూరైనా ఇక రాజధాని విశాఖే



(మొదటి పేజి తరువాయి) చేసుకుంటున్నారు. పలువురు ఇప్పటికే అక్కడకు వెళ్లి వచ్చారు. ప్రస్తుతం రిషికొండపై జరుగుతున్న నిర్మాణాల్లోనే సిఎంఒ ఉండొచ్చని, దానికి అనుకుని ఉన్న నిర్మాణాల్లో పలువురు ఉన్నతాధికారుల కార్యాలయాలు ఉంటాయని తెలిసింది. పరిపాలనకు సంబంధించి పలు విభాగాల కార్యాలయాలు అమరావతిలోనే ఉంటాయని, కొన్నిటిని మాత్రమే విశాఖ తరలిస్తారనే ప్రచారం జరుగుతోంది. కార్యాలయాలు తరలిస్తే ఖర్చు హెచ్ఒడిల నుండి వసూలు చేస్తామని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో వారు కూడా ఆందోళనలో ఉన్నారు. దీన్నుండి బయటపడేందుకు అమరావతి కేసులను త్వరగా విచారించాలని ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. ఈ నెలలోనే దీనిపై స్పష్టత వస్తే వెంటనే కార్యాచరణ ను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయనుంది. విశాఖలో రాజధాని ఏర్పాటు అంశంపై కేంద్రం కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈస్టర్న్‌నేవల్ కమాండ్ ఇక్కడే ఉండటం, భద్రతాపరంగానూ కీలకమైన ప్రాంతం, పెట్రోలియం నిల్వలు, రక్షణ విభాగ నిల్వలకు విశాఖ తీరం కేంద్రం కావడంతో అక్కడ రాజధాని ఏర్పాటు చేస్తే వచ్చే సమస్యలపై కేంద్రం అభ్యంతరం పెట్టినట్లు తెలిసింది. దీనిపైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరుపుతోంది. త్వరలోనే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# అతడూ..ఆమె..ఓ ఫ్రెండ్

(మొదటి పేజి తరువాయి) అయ్యాక.. ఇద్దరూ ప్రేమించుకుని అక్కడక్కడ తిరిగేవారు. ఇద్దరూ ఆ విషయాలు అన్నీ నాకు చెప్పేవారు. నవీన్ ఇంకో అమ్మాయితో తిరుగుతున్నాడని.. నీహారిక గొడవ పడి.. అతనితో సరిగ్గా మాట్లాడటం మానేసింది. నీహారిక అంటే నాకు చాలా ఇష్టం.. అందుకే ఆమెతో చనువుగా వుండే వాడిని. నవీన్ , నీహారిక ఇద్దరు విడిపోయారు అని తెలిసి.. 9 నెలల క్రితం నేను ప్రేమిస్తున్నానని నీహారికకు చెప్పగా ఆమె కూడా అంగీకరించిందన్నాడు. నవీన్ అప్పుడప్పుడు నీహారిక కు కాల్ చేసి, మెసేజ్‌లు చేస్తూ ఇబ్బంది పెట్టేవాడు. నవీన్ ఫోన్ చేసినా నీహారిక మాట్లాడేది కాదు. నవీన్ వేరే అమ్మాయిలతో తిరుగుతూ.. నిహారికను ఇబ్బంది పెడుతున్నాడన్న కోపంతో.. నవీన్‌ను చంపాలని మూడు నెలల క్రితం డిసైడ్ అయ్యాను. రెండు నెలల కింద.. మలక్‌పేట డీ మార్ట్ లో 200 రూపాయలకు ఒక కత్తి కొన్నాను. మర్డర్ టైంలో నా ఫింగర్ ప్రింట్స్ పడకుండా... మెడికల్ షాప్ లో రెండు జతల ప్లాస్టిక్ గ్లౌజులు కొన్నాను. అవి ఎవరికీ కనపడకుండా... నా బ్యాగ్‌లో పెట్టి.. మా ఇంట్లోని సజ్జ మీద పెట్టాను. జనవరి 16 న మా ఇంటర్ ఫ్రెండ్స్ అంతా కలుసుకోవాలని అనుకున్నాము. కుదిరితే అదే రోజు నవీన్ ను హత్య చేయాలని అనుకున్నా. కానీ .. ఆ రోజు అందరూ కలవడానికి కుదురలేదు. ఫిబ్రవరి 17 న ఉదయం 9 గంటలకు నవీన్ నాకు కాల్ చేసి.. హైదరాబాద్ వస్తున్నానని చెప్పాడు. ఆ రోజు నేను , నా ఫ్రెండ్ జీవన్ ఇద్దరం కలిసి ఉప్పల్‌లో సినిమాకి వెళ్లాం. నవీన్ ఎల్‌బీ నగర్ లో ఉన్నానని నాకు కాల్ చేసాడు. నా బైక్‌పై వెళ్లి.. నేను, జీవన్ పికప్ చేసుకున్నాం. నాగోల్‌లో భోజనం చేశాక... జీవన్ వెళ్ళిపోయాడు. నేను, నవీన్ మలక్ పేటలోని మా ఇంటికి వెళ్ళాము. ఆ రోజు రాత్రి నవీన్ హాస్టల్‌కు వెళతానంటే.. నేను కూడా వస్తానిని చెప్పాను. నవీన్ ను చంపటానికి ఇదే మంచి ఛాన్స్ అనుకుని.. సజ్జ మీద వున్న బ్యాగ్ తీసుకున్నా. నా ఫోన్ నుంచి నవీన్ నీహారికకు కాల్ చేసి 6,7 నిముషాలు మాట్లాడాడు. ఆ తరువాత రాత్రి 11 గంటలకు ఓఆర్ఆర్ దాటగానే .. ఈ టైంలో అంత దూరం వద్దు అని చెప్పి.. మందు తాగాము. ఆ తరువాత.. నిహారిక గురించి నీకు ఒక విషయం చెప్పాలి అన్నాను. అందుకు నవీన్ కూడా ఏంటో చెప్పమన్నాడు. కొంచెం లోపలికి వెళ్తే నీకు విషయం మొత్తం చెప్తాను అని చెప్పడంతో నవీన్ కూడా ఓకే అన్నాడు. ఎవరు లేని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి నిహారికను నేను ప్రేమిస్తున్నానని.. ఆమెను ఫోన్‌లు చేసి ఎందుకు ఇబ్బంది పెడుతున్నావని ప్రశ్నించాను. వెంటనే నవీన్ నన్ను కొట్టాడు. అప్పటికే నవీన్ ను చంపాలన్న ప్లాన్‌తో ఉన్న నేను అతని బలంగా కొట్టి.. గొంతు నులిమి చంపేశాను. ఆ తర్వాత శ్వాస ఆడట్లేదని నిర్ధారించుకుని నా బ్యాగులో ఉన్న కత్తితో కోపంతో చాతి భాగం నుంచి పొట్ట భాగం వరకు అడ్డం పొడుగు కోసేసి.. అతని గుండెను శరీరం నుంచి వేరు చేసి.. మర్మాంగాన్ని కోసేశా. ఆ తర్వాత శవాన్ని ఎవరికీ కనబడకుండా చెట్లపొదల్లో పడేసాను. ఆ తర్వాత నవీన్ శరీర భాగాలన్నీ ఓ బ్యాగులో వేసుకొని బ్రాహ్మణపల్లి వైపు వెళ్లాను. అతని సెల్ ఫోన్ ని రోడ్డు పక్కన పడేసాను. రక్తంతో ఉన్న నవీన్ శరీర భాగాలను దూరంగా.. రాజీవ్ గృహకల్ప వెనకాల చెట్లపొదల్లో పడేసి బ్రాహ్మణపల్లిలో నేను నా ఫ్రెండ్ హాసన్ ఇంటికి వెళ్ళాను. బాత్రూంలోకి వెళుతూ ఇంట్లో ఉన్న ఒక ఖాళీ ప్లాస్టిక్ బియ్యం సంచిని బాత్రూంలోకి తీసుకెళ్లి అతనికే తెలియకుండా రక్తంతో ఉన్నా నా బట్టలు విప్పేసి సంచిలో వేసి బాత్రూంలో ఉన్న హసన్ బట్టలు వేసుకున్నాను. తర్వాత నేను బయటికి వచ్చాక నా బట్టలు ఎందుకేసుకున్నావని అడిగితే నేను నవీన్‌ని చంపిన విషయం చెప్పాను. అప్పుడు హసన్ భయపడి ఎందుకు అలా చేశావని నన్ను తిట్టి వెంటనే పోలీసులకు లింగిపోవాలని చెప్పాడు. ఇప్పుడు చీకటి అయింది ఉదయం వెళ్తానని అతనికి చెప్పాను. అతను వద్దు అని చెప్పినా వినకుండా నేను అక్కడే ఆరోజు రాత్రి పడుకుని మరుసటి రోజు ఉదయం లేచి నేను పోలీసులకు లొంగిపోతానని చెప్పి రక్తంతో ఉన్న నా బట్టలు షూస్ బ్యాగును సాగర్ కాంప్లెక్స్ బస్ స్టాప్ వద్ద రోడ్డు పక్కన చెత్త కుప్పలో పడేశా. ఉదయం 10 గంటలకు నిహారిక కు ఫోన్ చేసి రోడ్డు మీదకి రమ్మన్నాను. అప్పుడు నవీన్‌ని చంపానని నిహారికతో చెప్పాను. దాంతో ఆమె భయపడి ఎందుకలా చేశావని నన్ను తిట్టి మందలించింది. ఆ తర్వాత నేను మా ఇంటికి వెళ్లి నా బండిని మా ఇంటి దగ్గర పెట్టి వరంగల్‌లో ఉన్న మా నాన్న దగ్గరికి వెళ్ళాను. ఆ తర్వాత మా నాన్నకు విషయం చెప్పడంతో పోలీసుల ముందు లొంగి పోవాలని చెప్పాడు. నేను 24వ తేదీ హాసన్ ఇంటికి రాగా పోలీసు వారు నీ గురించి నన్ను అడుగుతున్నారు ఇంకా ఎందుకు పోలేదని నిలదీశాడు. దీంతో నేరుగా నవీన్ శరీర భాగాలు పడేసిన ప్రాంతానికి వెళ్లి ఆ సంచిని తీసుకొని... హత్య చేసిన స్పాట్ కి వచ్చాను. అక్కడే శరీర భాగాలన్నీ కాల్చేశాను. ఆ తర్వాత అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల ముందు లొంగిపోయినట్లు హత్య విషయం వివరించారు.

# పారిశ్రామికవేత్త చిగురుపాటి జయరాం హత్య కేసు

### రాకేశ్ రెడ్డికి జీవిత ఖైదు విధించిన నాంపల్లి కోర్టు



హైదరాబాద్,మార్చి 9 (సమ సమాజం): పారిశ్రామికవేత్త చిగురుపాటి జయరాం హత్య కేసులో నిందితుడు రాకేశ్ రెడ్డికి నాంపల్లి కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో నాంపల్లి కోర్టు రాకేశ్ రెడ్డికి జీవిత ఖైదు విధించింది. దాదాపు నాలుగేళ్ల పాటు విచారించిన న్యాయస్థానం ఇటీవల రాకేశ్ రెడ్డిని దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. హత్య కేసుకు సంబంధించి జూబ్లీహిల్స్ పోలీసులు 23 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఏ1గా రాకేష్ రెడ్డిని కోర్టు నిర్ధారించింది. 2019 జనవరి 31న చిగురుపాటి జయరాం హత్యకు గురయ్యారు. ఈ కేసులో రాకేష్‌రెడ్డి, విశాల్, శ్రీనివాస్, రౌడీషీటర్ నగేష్ కీలక నిందితులుగా ఉన్నారు. జయరాం కేసులో 388 పేజీల చార్జిషీట్‌ను పోలీసులు కోర్టుకు సమర్పించారు. అందులో 12 మంది నిందితులను చేర్చారు. అంతేకాకుండా ఈ కేసులో ముగ్గురు పోలీసు అధికారులను కూడా నిందితులుగా పేర్కొనడం గమనార్హం. రాకేష్‌రెడ్డిని 1, విశాల్‌ను ఏ2, వాచ్‌మెన్ శ్రీనివాస్‌ను ఏ3, నగేష్ ఏ4గా సినీ నటుడు సూర్య ప్రసాద్ ఏ5గా పోలీసులు చేర్చారు. జయరాం మేనకోడలు శిఖాచౌదరిని 11వ సాక్షిగా చార్జిషీటులో పేర్కొన్నారు. ఆమె స్నేహితుడు సంతోష్ రావును కూడా సాక్షిగా చేర్చారు. పోలీసులు అందించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నాంపల్లి కోర్టు శిక్ష ఖరారు చేసింది. నాలుగేళ్ల విచారణ తర్వాత నాంపల్లి కోర్టు తీర్పు

# నాలుగో టెస్టులో భారీ స్కోర్ దిశగా ఆస్ట్రేలియా

## ఖవాజా అద్భుతమైన సెంచరీతో 255 పరుగులు




నాలుగు వికెట్లు కోల్పోయిన ఆసిస్

అహ్మదాబాద్,మార్చి9(ఆర్ఎన్ఎ): ఉస్మాన్ ఖవాజా అద్భుతమైన సెంచరీతో కీలకమైన నాలుగో టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోరు చేయగలిగింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి పర్యాటక జట్టు 4 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కు ఘనమైన ఆరంభం ఏమీ లభించలేదు. 32 పరుగులు చేసిన ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ను వెనక్కి పంపడం ద్వారా 61 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యాన్ని అశ్విన్ బ్రేక్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్(3)ను షమీ బౌల్డ్ చేయడంతో ఆశలు చిగురించాయి. దీనికి తోడు 151 పరుగుల వద్ద కెప్టెన్ స్టీవ్ స్మిత్ (38), 170 పరుగుల వద్ద హ్యాండ్స్‌కోంబ్ (17) పెవిలియన్ చేరడంతో మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చినట్టేనని అభిమానులు సంబరపడ్డారు. అయితే, అప్పటికే క్రీజులో పాతుకుపోయిన ఖవాజా భారత బౌలర్ల ఆశలను చిదిమేశాడు. బౌలర్లను ఎలాంటి తడబాటు లేకుండా ఎదుర్కొంటూ సెంచరీ సాధించాడు. ఫలితంగా ఈ సిరీస్‌లో సెంచరీ సాధించిన తొలి ఆటగాడయ్యాడు. కేమరాన్ గ్రీన్ అతడికి పూర్తి సహకారం అందించాడు. ఇద్దరూ కలిసి నిదానంగా ఆడుతూ వికెట్ల పతనాన్ని అడ్డుకోవడమే కాకుండా స్కోరును పెంచుకుంటూ పోయారు. 246 బంతుల్లో ఖవాజా 15 ఫోర్లతో సెంచరీ (104) పూర్తి చేసుకున్నాడు. గ్రీన్ 64 బంతుల్లో 8 ఫోర్లతో 49 పరుగులు చేశాడు. ప్రస్తుతం వీరిద్దరూ క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో షమీ రెండు వికెట్లు తీసుకోగా, అశ్విన్, జడేజా చెరో వికెట్ తీసుకున్నారు. . ఓపికగా ఆడిన అతను భారత బౌలర్లకు పరీక్ష పెట్టాడు. భారత బౌలలర్లలో మహమ్మద్ షమీ రెండు వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ తలా ఒక వికెట్ తీశారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతున్న ఆఖరి టెస్టులో టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ స్టీవ్ స్మిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ సిరీస్‌లో శతకం బాదిన తొలి ఆస్ట్రేలియా క్రికెటర్‌గా ఖవాజా గుర్తింపు సాధించాడు. అంతేకాదు గత పదమూడేళ్లలో భారత్‌లో ఆడిన 12 టెస్టుల్లో సెంచరీ కొట్టిన ఆసీస్ మొదటి ఎడమచేతి వాటం ఆటగాడిగా ఖవాజా రికార్డు క్రియేట్ చేశాడు.

# పాక్ క్రికెటర్ మహమ్మద్ హఫీజ్ ఇంట్లోచోరీ

## రూ.25 వేల డాలర్ల విలువైన వస్తువుల దొంగతనం



లాహోర్,మార్చి9(ఆర్ఎన్ఎ): పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ మహమ్మద్ హఫీజ్ ఇంట్లో దొంగలు పడ్డారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. లాహోర్‌లోని హఫీజ్ ఇంట్లోకి ఈనెల 5న ఆదివారం రాత్రి దొంగలు చొరబడ్డారు. రూ.25 వేల డాలర్ల (పాకిస్థాన్ రూపాయిలో 25 డాలర్ల విలువ దాదాపు రూ.2 కోట్లు)లతో పాటు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారని పోలీసులు వెల్లడించారు. దొంగతనం జరిగే సమయంలో సమయంలో హఫీజ్, అతని భార్య ఇంట్లో లేరు. ఈ ఆల్‌రౌండర్ ఇంట్లో దొంగలు చొరబడి భారీగా విదేశీ కరెన్సీ, విలువైన సొత్తు ఎత్తుకెళ్లారని గురించి వాళ్ల అంకుల్ షాహిద్ ఇక్బాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో, పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆల్‌రౌండర్‌గా విశేష సేవలందించిన హఫీజ్ 2022 జనవరి 3న అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. దాదాపు 18 ఏళ్లు ఆల్‌రౌండర్‌గా జట్టుకు డు. టాప్ ఆర్డర్ నుంచి ఆరో స్థానం వరకు బ్యాటింగ్ చేయగల సత్తా అతని సొంతం. పాకిస్థాన్ తరఫున 392 మ్యాచ్‌లు ఆడిన ఈ స్టార్ ప్లేయర్ మూడు ఫార్మాట్లలో 12,780 రన్స్ చేశాడు. 253 వికెట్లు తీశాడు. 2018లో టెస్టు క్రికెట్‌కు గుడ్ బై చెప్పేశాడు. ఆ తర్వాత వన్డేలు, టీ20ల్లో కొనసాగాడు. హఫీజ్ 2019 వరల్డ్ కప్‌లో ఆఖరి వన్డే మ్యాచ్ ఆడాడు. ప్రస్తుతం హఫీజ్ పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో క్వెట్టా గ్లాడియేటర్స్ జట్టు తరఫున ఆడుతున్నాడు.

# కొత్త ఐపిఎల్ ప్రోమో విడుదల



ముంబై,మార్చి9(ఆర్ఎన్ఎ): భారత్ తో పాటు ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఐపీఎల్2023కి టైం వచ్చేసింది. మార్చి 31 నుంచి ప్రారంభం కానున్న 16వ సీజన్ కోసం ఇప్పటికే సన్నాహాలు మొదలయ్యాయి. ఇప్పటికే అన్ని జట్లు రంగానికి సిద్ధమవుతున్నాయి. ఏ టీం కప్పు కొడుతుందా అని అభిమానులంతా ఎదురుచూస్తున్నారు. ఆ జోరును ఇంకా కొంత పెంచేలా స్టార్ స్పోర్ట్స్ కొత్త ఐపీఎల్ 2023 ప్రోమోను విడుదల చేసింది. టాటా ఐపీఎల్ ప్రసార హక్కులను దక్కించుకున్న స్టార్ స్పోర్ట్స్ ఈ వీడియోను షూట్ చేసింది. ట్యూన్, సాంగ్ కంపోజ్ అంతా స్టార్ స్పోర్ట్స్ తీసుకుంది. అందులో రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా అభిమానులతో కలిసి పాల్గొన్నారు.

# గుజరాత్ జెయింట్స్ జట్టుకు షాక్

## గాయంతో కెప్టెన్ బేత్ మూనీ టోర్నీకి దూరం



న్యూఢిల్లీ,మార్చి9(ఆర్ఎన్ఎ): మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో గుజరాత్ జెయింట్స్ జట్టుకు పెద్ద షాక్ తగిలింది. కెప్టెన్ బేత్ మూనీ టోర్నీకి దూరం కానుంది. లీగ్ ప్రారంభ మ్యాచ్‌లో గాయడిన ఆమె కోలుకునేందుకు మరింత సమయం పట్టనుంది. దాంతో టోర్నీ నుంచి తప్పుకోనుంది. ఈ వికెట్ కీపర్, బ్యాటర్ స్థానంలో లారా వొల్వార్డ్ట్(దక్షిణాఫ్రికా)ను గుజరాత్ యాజమాన్యం జట్టులోకి తీసుకుంది. ప్రస్తుతం ఆమె రెండు ఎగ్జిబిషన్ మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్‌లో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌లో శనివారం 11న జరిగే మ్యాచ్‌కు ఆమె జట్టుతో కలవనుంది. డబ్ల్యూపీఎల్ ఆరంభ మ్యాచ్‌లో మూనీ తొలి ఓవర్‌లోనే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగింది. చీలమండకు గాయం కావడంతో ఆమె నొప్పితో విలవిలలాడుతూ మైదానం వీడింది. అయితే.. గుజరాత్ ఆఖరి వికెట్‌గా ఆమె బ్యాటింగ్ చేసేందుకు సిద్ధంగా లేకపోవడంతో అంపైర్లు ముంబై ఇండియన్స్‌ని విజేతగా ప్రకటించారు. 'డబ్ల్యూపీఎల్ తొలి సీజన్ మిస్ అవుతున్నందుకు చాలా బాధగా ఉంది. అయితే.. నేను మైదానంలో దిగకున్నా.. జట్టు ప్రదర్శనను నిత్యం గమనిస్తూనే ఉంటాను. వచ్చే సీజన్‌కు మరింత స్టాం÷-రగ్‌గా, ఫిట్‌గా తయారై వస్తాను. గుజరాత్ జెయింట్స్ బృందానికి ఆల్ ది బెస్ట్' అని మూనీ వెల్లడించింది. మూనీ టోర్నమెంట్ మొత్తానికి దూరం కానుండడతో వైస్ కెప్టెన్‌గా ఉన్న స్నేహ్ రానాను ఫ్రాంఛైజీ పూర్తి స్థాయి కెప్టెన్ చేసింది. గాయం తగ్గకపోవడంతో యూపీ వారియర్స్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ మూనీ ఆడలేదు. దాంతో, యూపీ, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లకు స్నేహ్ రానా కెప్టెన్‌గా వ్యవహరించింది. ఆర్సీబీపై 11 పరుగుల తేడాతో గుజరాత్ గెలిచింది. ముంబై ఇండియన్స్, యూపీ వారియర్స్ చేతిలో ఓడిపోయిన ఆ జట్టు ఈ లీగ్‌లో తొలి విజయం నమోదు చేసింది. దక్షిణాఫ్రికాలో జరిగిన మహిళల టీ20 వరల్డ్ కప్‌లో మూనీ అదరగొట్టింది. ౹÷నైల్లో సఫారీ జట్టుపై అర్ధ శతకంతో మెరిసింది. దాంతో, ఆస్ట్రేలియా పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆరోసారి పొట్టి ప్రపంచకప్ విజేతగా అవతరించింది. అంతేకాదు టీ20 వరల్డ్‌కప్‌ను వరుసగా రెండోసారి హ్యాట్రిక్ కొట్టిన జట్టుగా రికార్డు క్రియేట్ చేసింది. మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో ఈ ఆస్ట్రేలియన్ ఓపెనర్‌ను రూ.2 కోట్ల భారీ ధరకు గుజరాత్ కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆమెకే సారథ్య బాధ్యతలు అప్పగించింది. రూ.30 లక్షల కనీస ధర ఉన్న లారాను వేలంలో ఏ జట్టు కొనేందుకు ఆసక్తి చూపించలేదు.

---







హ్యాపీడేస్, కొత్త బంగారు లోకం సినిమాలతో యూత్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు యువ హీరో వరుణ్ సందేశ్ ఈ ఏడాది సందీప్ కిషన్, విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో వచ్చిన మైఖేల్‌లో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటించాడు వరుణ్ సందేశ్. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడు. వీటిలో ఆర్ఎన్ హర్షవర్ధన్ దర్శకత్వంలో నటిస్తున్న సినిమా ఒకటి. తాజాగా ఈ మూవీకి మేకర్స్ చిత్రం చూడర టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టైటిల్, ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ చిత్రంలో ధన్‌రాజ్, కాశీ విశ్వనాథ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వరుణ్ సందేశ్, ధన్ రాజ్, కాశీ విశ్వనాథ్ జైలులో ఉన్న లుక్ చూసి.. వీరంతా ఏదైనా సీరియస్ క్రైం చేశారా..? అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. అసలేం జరిగిందనేది తెలియాలంటే సినిమా వచ్చే వరకు ఆగాల్సిందే. ఈ ప్రాజెక్ట్‌లో రవిబాబు, తనికెళ్లభరణి, రాజా రవీంద్ర, శివాజీ రాజా, శీతల్ భట్, మీనా కుమారి, అన్నపూర్ణమ్మ కీలక పాత్రల్లో నటించారు. నేనింతే ఫేం శియా గౌతమ్ స్పెషల్ సాంగ్‌లో మెరువనుంది. బీఎం సినిమాస్ బ్యానర్‌పై శేషు మారంరెడ్డి, బోయపాటి భాగ్యలక్ష్మి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ధన తుమ్మల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాధన్ మ్యూజిక్ డైరెక్టర్. దినేశ్ కే బాబు కెమెరామెన్‌గా పనిచేస్తున్నాడు. త్వరలోనే విడుదల తేదీపై క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

# బలగం లాంటి సినిమాలను ప్రోత్సహిస్తా: దిల్ రాజు

ఒక వైపు వందల కోట్ల బ్జడెట్ తో సినిమాలు నిర్మిస్తూ మరో వైపు చిన్న సినిమాలను.. కంటెంట్ ఓరియంటెడ్ సినిమాలను నిర్మించడం దిల్ రాజుకే సాధ్యం అయ్యింది. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో ఒక భారీ సినిమాను నిర్మిస్తున్న దిల్ రాజు ఇటీవల బలగం అనే చిన్న సినిమాను నిర్మించి ప్రేక్షకుల మన్ననలను పొందాడు. ఈ చిత్రం ఇంతగా ప్రేక్షకాదరణ పొందుతుందని బహుశా ఊహించి ఉండరు. బలగం సినిమా కు తాను నిర్మాతగా కాకుండా సమర్పకుడిగా వ్యవహరించాడు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దిల్ రాజు మాట్లాడుతూ.. ముందు ముందు కూడా తన కుటుంబంలోని యువకులను నిర్మాతలుగా ప్రోత్సహిస్తూ కొత్త సినిమాలను తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నాను. అందులో భాగంగా వచ్చిన సినిమా 'బలగం' అన్నారు. బలగం సినిమా నిర్మాణ సమయంలో నాన్ థియేట్రికల్ రైట్స్ తో లాభాలు రావాలని భావించామన్నారు. ముందు ముందు చిన్న బ్జడెట్ సినిమాలను వరుసగా చేస్తామంటూ ప్రకటించిన దిల్ రాజు త్వరలోనే కొన్ని సినిమాల ప్రకటనలు చేయబోతున్నట్లుగా పేర్కొన్నాడు. కమెడియన్ వేణు దర్శకత్వంలో మరో సినిమాను నిర్మించబోతున్నట్లుగా దిల్ రాజు పేర్కొన్నాడు. వేణు తెలంగాణ గ్రామాల్లో ఉన్న బలమైన అనుబంధాలను గురించి చెప్పిన తీరు నచ్చి దర్శకత్వం ఛాన్స్ ఇచ్చినట్లుగా దిల్ రాజు పేర్కొన్నాడు. ఇక ప్రస్తుతం రూపొందిస్తున్న రామ్ చరణ్.. శంకర్ కాంబినేషన్ లో సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు దిల్ రాజు పేర్కొన్నాడు.



## ఫెయిల్యూర్ ఆంధ్రావాలా....రీ రిలీజ్‌కు సన్నాహాలు



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పూరీ జగన్నాథ్ కాంబోలో వచ్చిన ఆంధ్రావాలా చిత్రం గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. **2004** జనవరి **1**వ తేదీన విడుదలైన ఈ చిత్రం అట్టర్ ఎప్లాప్ గా నిలిచింది. ఈ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్ సరసన రక్షిత హీరోయిన్ గా నటించి మెప్పించింది. ఆ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్ ద్విపాత్రాభినయం చేయగా.. సాయాజీ షిండే రాహుల్ దేవ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అయితే ఈ చిత్రానికి సంబంధించి ఓ లేటెస్ట్ అప్ డేట్ బయటకు వచ్చింది. **19** ఏళ్ల క్రితం విడుదలైన ఈ చిత్రం రీరిలీజ్ కు సిద్ధమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇదే నెల వచ్చే వారంలో మరోసారి థియటర్లలోకి రాబోతుంది. జూనియర్ ఎన్టీఆర్ కెరియర్ లోనే అత్యంత డిజాస్టర్ మూవీగా నిలిచిన ఈ చిత్రాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. కనీసం ఈసారి అయినా ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందో లేదో చూడాలి మరి. సింహాద్రి తర్వాత ఎన్టీఆర్ నటించిన సినిమా ఇది. రిలీజ్ కు ముందు ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనగా... రొటీన్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను తీవ్రంగా నిరాచ పరిచింది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించలేకపోయింది. ఇదులో శంకర్ పహిల్వాన్ గా మున్నాగా డబుల్ రోల్స్ లో కనిపించాడు ఎన్టీఆర్. అయితే తారక్ ద్విపాత్రాభినయం చేసిన మొదటి సినిమా ఇదే కావడం గమనార్హం. బాక్సాఫీసు వద్ద భారీ పరాజయాన్ని పొందిన ఈ చిత్రం రీరిలీజ్ అవుతుందనడంతో అంతా షాక్ అవుతున్నారు.

# రామబాణం హీరోయిన్‌గా డింపుల్ హయతి



గద్దలకొండ గణెలిష్, ఖిలాడీ చిత్రాలతో ఆకట్టుకున్న డింపుల్ హయతి.. ప్రస్తుతం 'రామబాణం' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. గోపీచంద్ హీరోగా రూపొందుతున్న ఈ చిత్రానికి శ్రీవాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా సినిమా నుండి డింపుల్ హయాతి క్యారెక్టర్‌ను రివీల్ చేశారు. ట్రావెల్ బ్యాగ్ పట్టుకొని, క్యూట్ లుక్‌లో కనిపిస్తోంది డింపుల్. ఇందులో ఆమె భైరవి అనే పాత్రను పోషిస్తోంది. సోషల్ మెసేజ్‌తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కలగలిసిన ఓ స్టాం÷-రగ్ కంటెంట్‌తో సినిమా ఉండబోతోంది అంటున్నారు మేకర్స్. గోపీచంద్ ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌లో నటిస్తుండగా, అతనికి అన్నా, వదినలుగా జగపతిబాబు, ఖుష్బు కనిపించనున్నారు. భూపతి రాజా ఈ చిత్రానికి కథను అందించగా, మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. సచిన్ ఖేడేకర్, నాజర్, అలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిషోర్, సప్తగిరి, సమీర్, తరుణ్ అరోరా ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. మే 5న సినిమా విడుదలకు సిద్ధమవుతోంది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in